# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 18.03.2022

## ప్రజల నమ్మకాలు, అహారం, కులాలు, వృత్తులపై
## చినజీయర్ వ్యాఖ్యలు బాధ్యతారహిత్యం

చినజీయర్‌స్వామి ప్రజల నమ్మకాలు, ఆహారాలు, కులాలు, వృత్తులపైన బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేస్తూ, అవమానపర్చడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణమే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నది.

సమ్మక్క, సారలమ్మల గురించి చినజీయర్‌స్వామి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారు. ఆదివాసీలతో పాటు, సాధారణ ప్రజలు వారిని దేవతలుగా పూజిస్తున్నారు. ఎవరి నమ్మకం వారిది. చినజీయర్‌కి వీరిమీద నమ్మకం లేకపోవచ్చు. కానీ ఆయన నమ్ముతున్న రామానుజుడు కూడా ఆనాటి పరిస్థితుల్లో ఎంతో కొంత సమభావన పంచినందుకే ఇప్పుడు పూజలందుకుంటున్నారు. 'ఎవరు దేవుడు, ఎవరు కాదు' అన్న చర్చ అప్రస్తుతం. ఇది నమ్మకాలకు సంబంధించిన విషయం. కాకతీయుల కాలంలో పన్నుల భారాన్ని సమ్మక్క, సారలమ్మలు ప్రతిఘటించారని చెబుతారు. అందుకే వారు ఆదివాసీల ఆరాధ్యులైనారని ప్రతీతి. ఇలాంటి వారిమీద చినజీయర్ వ్యాఖ్యలు ఆధిపత్య ధోరణి తప్ప మరొకటి కాదు.

గతంలో కూడా చినజీయర్ అగ్రకుల ఆధిపత్య ధోరణులు ప్రదర్శించారు. మాంసాహారం తినేవారిపట్ల నీచంగా వ్యాఖ్యానించారు. గొర్రెమాసం తినేవారికి గొర్రె ఆలోచనలు, కోడి మాంసం తినేవారికి కోడి ఆలోచనలు, పందిమాంసం తినేవారికి పంది ఆలోచనలే ఉంటాయన్నారు. కుల వ్యవస్థ కొనసాగాలన్నారు. ఎవరి వృత్తి వారే చేయాలన్నారు. ఇవి కుల దురహంకార ధోరణులు తప్ప మరొకటికాదు.

సమాజంలో సున్నితమైన భావోద్వేగాలున్న సమయంలో చినజీయర్ ఇలాంటి వ్యాఖ్యలు ఏ ప్రయోజనం ఆశించి చేస్తున్నారో ప్రజాస్వామ్యవాదులంతా పరిశీలించాలి. ఇప్పటికైనా చినజీయర్‌స్వామి ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి